# బలగం TV
BALAGAM

నిజమే మా బలం..ప్రజలే మా బలగం

BALAGAM TV DIGTAL NEWS PAPER/ balagamtv100@gmail.com

హైదరాబాద్ | ఆదివారం జులై 05 2026 | balagamtv100@gmail.com | పేజీలు-8




## 20 నుంచి పార్లమెంట్ వర్షాకాల సమావేశాలు

ఆగస్టు 13 వరకు 19 సమావేశాలు

మిగితా 2వ పేజీలో

### 20 ఏండ్లలో
# ఒక్కరోజూ సెలవు తీసుకోలేదు



- ప్రజలు ఇచ్చిన అవకాశాన్ని దుర్వినియోగం చేయలేదు'
- మిడ్జిల్‌ను ఆదర్శ మండలంగా తీర్చిదిద్దుతాం
- డార్క్ ఏరియా నుంచి అభివృద్ధి మండలంగా మారుస్తాం
- మిడ్జిల్ ప్రజలకు జీవితాంతం రుణపడి ఉంటా
- జెడ్పీటీసీ విజయం ప్రజల విజయమే: రేవంత్
- పాలమూరు మహనీయులను స్మరించిన ముఖ్యమంత్రి
- వెనుకబడిన మండలాల అభివృద్ధే ప్రభుత్వ లక్ష్యం
- ఎస్సీ వర్గీకరణ, బీసీ కులగణనతో చారిత్రక నిర్ణయాలు
- గ్రామాభివృద్ధే రాష్ట్రాభివృద్ధికి పునాది
- వలసల పాలమూరును అభివృద్ధి జిల్లాగా తీర్చిదిద్దుతాం
- సీఎం రేవంత్ రెడ్డి
- మిడ్జిల్‌లో అభివృద్ధి పనులకు శంకుస్థాపన

**బలగం టీవీ, హైదరాబాద్ బ్యూరో**

గత 20 ఏళ్ల రాజకీయ జీవితంలో ఒక్కరోజు కూడా సెలవు తీసుకోలేదని, ప్రజలు కల్పించిన అవకాశాన్ని ఎప్పుడూ దుర్వినియోగం చేయలేదని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ప్రజా సమస్యలపై ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తూ పోరాడానని, అధికారంలోకి వచ్చిన తర్వాత సంక్షేమంతో పాటు అభివృద్ధి, దీర్ఘకాలిక సమస్యల పరిష్కారానికే ప్రాధాన్యం ఇచ్చామని చెప్పారు. తన 20 ఏళ్ల రాజకీయ ప్రస్థానాన్ని పురస్కరించుకుని మహబూబ్‌నగర్ జిల్లా మిడ్జిల్ మండలంలో శనివారం పలు అభివృద్ధి కార్యక్రమాలకు ముఖ్యమంత్రి శంకుస్థాపన చేశారు. అనంతరం నిర్వహించిన కృతజ్ఞత సభలో ఆయన మాట్లాడారు. కార్యక్రమంలో ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, మంత్రులు జూపల్లి కృష్ణారావు, వాకిటి శ్రీహరి తదితరులు పాల్గొన్నారు.

మిడ్జిల్ మండలాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చెందిన ఆదర్శ మండలంగా తీర్చిదిద్దాల్సిన అవసరం ఉందని సీఎం పేర్కొన్నారు. మండలంలోని ప్రతి గ్రామానికి అభివృద్ధి ఫలాలు చేరేలా ప్రత్యేక చర్యలు చేపడతామని తెలిపారు. ఈ మండల అభివృద్ధికి ప్రత్యేక దృష్టి సారించాలని ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్కను కోరినట్లు వెల్లడించారు. మిడ్జిల్ ప్రజలు తనకు రాజకీయ జీవితాన్ని ప్రసాదించారని, వారి రుణం జీవితాంతం తీర్చుకోలేనిదని రేవంత్ రెడ్డి అన్నారు. గతంలో కరవుతో అల్లాడిన డార్క్ ఏరియాగా ఉన్న మిడ్జిల్‌ను అభివృద్ధి, సాగునీరు, తాగునీరు, విద్య, వైద్య సదుపాయాలతో వెలుగులు నింపిన మండలంగా తీర్చిదిద్దడమే తన లక్ష్యమని చెప్పారు.

2006 జూలై 4న జెడ్పీటీసీగా తన విజయం వ్యక్తిగత విజయం కాదని, అది మిడ్జిల్ ప్రజల విజయమని సీఎం పేర్కొన్నారు. ఈ ప్రాంతం నుంచి బూర్గుల రామకృష్ణారావు, జైపాల్ రెడ్డి, మహేంద్రనాథ్, ద్యాప గోపాల్ రెడ్డి వంటి ప్రముఖ నాయకులు ఎదిగారని గుర్తుచేశారు. ఈ సందర్భంగా డా. బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహాన్ని కూడా ఆవిష్కరించినట్లు తెలిపారు.

జెడ్పీటీసీగా పనిచేసిన కాలంలో మిడ్జిల్‌లో అనేక గ్రామాలకు రహదారులు, మౌలిక వసతులు లేవని గుర్తు చేశారు. ఒకప్పుడు ఉమ్మడి పాలమూరు జిల్లాలోని మిడ్జిల్, గద్వాల్ నియోజకవర్గంలోని గట్టు మండలాలను అత్యంత వెనుకబడిన డార్క్ ఏరియాలుగా ప్రకటించారని చెప్పారు. ప్రజల విశ్వాసంతోనే తాను ఈరోజు రాష్ట్ర ముఖ్యమంత్రి స్థాయికి చేరుకున్నానని, అందుకే ఈ ప్రాంత అభివృద్ధిని తన బాధ్యతగా భావిస్తున్నానని అన్నారు.దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న సమస్యల పరిష్కారంలో తమ ప్రభుత్వం కీలక నిర్ణయాలు తీసుకుందని సీఎం తెలిపారు. ఎస్సీ ఉపకులాల వర్గీకరణకు పరిష్కారం చూపడంతో పాటు, వందేళ్ల తర్వాత వెనుకబడిన తరగతుల కులగణన నిర్వహించి, వారి వాటా వారికి అందేలా చర్యలు ప్రారంభించామని పేర్కొన్నారు.తాను గ్రామీణ నేపథ్యం నుంచి వచ్చిన వ్యక్తినని, రైతు జీవిత కష్టాలు, గ్రామీణ సమస్యలు ప్రత్యక్షంగా చూసి పెరిగానని సీఎం అన్నారు. వ్యవసాయం, భూమి, రైతు కష్టాలపై పూర్తి అవగాహనతోనే పాలన సాగిస్తున్నట్లు తెలిపారు.

రాష్ట్ర అభివృద్ధికి గ్రామాల అభివృద్ధే పునాది అని రేవంత్ రెడ్డి అన్నారు. గ్రామాల్లో సమస్యలు పరిష్కారమైతే మండలం, జిల్లా, రాష్ట్రం అభివృద్ధి చెందుతాయని, అదే దేశాభివృద్ధికి దోహదపడుతుందని పేర్కొన్నారు. మిడ్జిల్ మండలానికి ఎంత చేసినా తక్కువేనని, వలసల పాలమూరును సమగ్ర అభివృద్ధి దిశగా తీసుకెళ్లడం తన ప్రభుత్వ లక్ష్యమని స్పష్టం చేశారు.

# చరిత్ర సృష్టించిన వైభవ్



- ఇంగ్లండ్‌తో రెండో టీ20లో అరంగేట్రం
- సచిన్ రికార్డును అధిగమించిన యువ సంచలనం

**బలగం టీవీ, న్యూఢిల్లీ బ్యూరో**

భారత క్రికెట్‌లో కొత్త సంచలనంగా ఎదుగుతున్న యువ బ్యాటర్ వైభవ్ సూర్యవంశీ అంతర్జాతీయ క్రికెట్‌లో అరంగేట్రానికి సిద్ధమయ్యాడు. ఇంగ్లండ్‌తో జరుగనున్న రెండో టీ20 మ్యాచ్‌లో అతడికి తుది జట్టులో అవకాశం లభించడంతో కేవలం 15 ఏళ్ల 99 రోజుల వయసులో భారత జట్టు తరపున బరిలోకి దిగనున్నాడు.

13 ఏళ్ల వయసులోనే ఐపీఎల్ వేలంలో ఎంపికై అందరి దృష్టిని ఆకర్షించిన వైభవ్.. 14 ఏళ్లకే టోర్నీలో అరంగేట్రం చేసి తన ప్రతిభను నిరూపించుకున్నాడు. 2026 ఐపీఎల్ సీజన్‌లో ఆరెంజ్ క్యాప్‌ను కైవసం చేసుకుని దేశవ్యాప్తంగా సంచలనంగా మారాడు. ఆ ప్రదర్శనతోనే ఐర్లాండ్, ఇంగ్లండ్ పర్యటనలకు భారత జట్టులో చోటు దక్కించుకున్నాడు.

ఐర్లాండ్ పర్యటనలో తుది జట్టులో చోటు దక్కకపోవడంతో అభిమానులు నిరాశకు గురయ్యారు. ఇంగ్లండ్‌తో తొలి టీ20 వర్షం కారణంగా రద్దు కావడంతో అరంగేట్రం మరింత వాయిదా పడింది. అయితే సీనియర్ బ్యాటర్ సంజూ శాంసన్ వరుసగా విఫలం కావడం, వైభవ్‌కు అవకాశం ఇవ్వాలంటూ డిమాండ్ పెరగడంతో జట్టు యాజమాన్యం అతడిని రెండో టీ20కు ఎంపిక చేసినట్లు సమాచారం.

రెండో టీ20లో బరిలోకి దిగితే వైభవ్ సూర్యవంశీ 15 ఏళ్ల 99 రోజుల వయసులో భారత జట్టు తరపున అంతర్జాతీయ క్రికెట్‌లో అరంగేట్రం చేసిన అత్యంత పిన్న వయస్కుడిగా చరిత్ర సృష్టించనున్నాడు. ఇప్పటివరకు ఈ రికార్డు 16 ఏళ్ల 205 రోజుల వయసులో అరంగేట్రం చేసిన ాఘఎష్ట్రఙఅ ఎవఅఎబశ్రీస్ఝుతీ పేరిట ఉంది. వైభవ్ ఆ రికార్డును అధిగమించి కొత్త అధ్యాయానికి శ్రీకారం చుట్టనున్నాడు.

# సెమీకండక్టర్ హబ్‌గా భారత్..




**మరో కీలక ముందడుగులిలి**
**గుజరాత్‌లో సీజీ సెమీ ఓఎస్ఏటీ ప్లాంట్‌ను ప్రారంభించిన ప్రధాని మోడీ**
**'మేక్ ఇన్ ఇండియా' తదుపరి దశ సెమీకండక్టర్ రంగమేనని వ్యాఖ్య**

**బలగం టీవీ, హైదరాబాద్ బ్యూరో**

భారత్‌ను ప్రపంచ సెమీకండక్టర్ హబ్‌గా తీర్చిదిద్దే దిశగా మరో కీలక అడుగు పడిందని ప్రధాని నరేంద్ర మోదీ పేర్కొన్నారు. గుజరాత్‌లోని సనంద్‌లో ఏర్పాటు చేసిన సీజీ సెమీ అవుట్‌సోర్స్‌డ్ సెమీకండక్టర్ అసెంబ్లీ అండ్ టెస్ట్ (ఓఎస్ఏటీ) ప్లాంట్‌ను శనివారం ఆయన ప్రారంభించారు. దేశంలో పూర్తి స్థాయి ఎలక్ట్రానిక్స్ వాల్యూ చైన్‌ను నిర్మించడమే ప్రభుత్వ లక్ష్యమని స్పష్టం చేశారు.

సనంద్‌లోని ఈ ప్లాంట్‌లో ప్రతి ఏడాది 20 కోట్ల చిప్‌ల ఉత్పత్తిని లక్ష్యంగా నిర్దేశించామని ప్రధాని తెలిపారు. సంస్థ త్వరలోనే ఆ లక్ష్యాన్ని చేరుకుంటుందనే విశ్వాసం వ్యక్తం చేశారు. సెమికాన్ ఇండియా కార్యక్రమం వేగంగా ముందుకు సాగుతోందని, "స్టెప్ బై స్టెప్.. బ్రిక్ బై బ్రిక్.. ఇప్పుడు చిప్ బై చిప్‌గా భారత్ ముందుకు సాగుతోంది" అని అన్నారు. దేశంలో ఏడాదికి 50 కోట్ల చిప్‌ల ఉత్పత్తి లక్ష్యాన్ని కూడా త్వరలోనే సాధిస్తామని ఆశాభావం వ్యక్తం చేశారు.

**మొబైల్ తయారీలో ప్రపంచంలో రెండో స్థానం**

గత పదేళ్లలో ఎలక్ట్రానిక్స్ రంగంలో భారత్ గణనీయమైన పురోగతి సాధించిందని ప్రధాని చెప్పారు. ప్రస్తుతం ప్రపంచంలోనే రెండో అతిపెద్ద మొబైల్ తయారీ దేశంగా భారత్ నిలిచిందని, మొబైల్ ఎగుమతుల్లోనూ రెండో స్థానంలో ఉందని తెలిపారు. 2014తో పోలిస్తే దేశీయ ఎలక్ట్రానిక్స్ ఉత్పత్తి దాదాపు ఏడు రెట్లు, ఎలక్ట్రానిక్స్ ఎగుమతులు సుమారు 11 రెట్లు పెరిగాయని వివరించారు.

సెమీకండక్టర్ రంగంలో సాధించిన పురోగతి ఒక్కరోజులో సాధ్యపడలేదని మోదీ పేర్కొన్నారు. గత దశాబ్ద కాలంగా చేపట్టిన సంస్కరణల ఫలితంగానే ఈ స్థాయికి చేరుకున్నామని చెప్పారు. ఫినిష్డ్ ప్రొడక్ట్ నుంచి కాంపోనెంట్లు, ఇప్పుడు సెమీకండక్టర్ల తయారీ దశకు చేరుకున్నామని, దీంతో పూర్తి ఎలక్ట్రానిక్స్ వాల్యూ చైన్ భారత్‌లోనే ఏర్పడుతుందని అన్నారు. వికసిత్ భారత్ నిర్మాణానికి ఇదే రోడ్‌మ్యాప్ అని, ఇదే 'మేక్ ఇన్ ఇండియా' తదుపరి దశ అని పేర్కొన్నారు.

దేశంలోని మూడో సెమీకండక్టర్ ప్లాంట్‌లో వాణిజ్యపరంగా చిప్ ప్యాకేజింగ్ ఉత్పత్తి ప్రారంభం కావడం చారిత్రాత్మక మైలురాయిగా ప్రధాని అభివర్ణించారు. ఈ ప్లాంట్‌కు 2024లో శంకుస్థాపన చేశామని, 2025 ఆగస్టులో టెస్టింగ్ చిప్‌ల తయారీ ప్రారంభమై, ఇప్పుడు

మిగితా 2వ పేజీలో

# భారత్–అమెరికా భాగస్వామ్యం బలోపేతం కావాలి



- అమెరికా 250వ స్వాతంత్ర్య
- వార్షికోత్సవానికి మోదీ శుభాకాంక్షలు

**ట్రంప్, అమెరికా ప్రజలకు అభినందనలు**

**బలగం టీవీ, హైదరాబాద్ బ్యూరో**

అమెరికా స్వాతంత్ర్యానికి 250 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌తో పాటు ఆ దేశ ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా భారత్–అమెరికా సంబంధాలు కేవలం వ్యూహాత్మక భాగస్వామ్యానికే పరిమితం కావని, ప్రజాస్వామ్య విలువలు, చట్టబద్ధ పాలన, ప్రజల సామర్థ్యంపై ఉన్న విశ్వాసం రెండు దేశాలను మరింత దగ్గర చేశాయని పేర్కొన్నారు.

**ఎక్స్‌లో ప్రధాని సందేశం**

సామాజిక మాధ్యమ వేదిక 'ఎక్స్'లో స్పందించిన మోదీ.. 140 కోట్ల మంది భారతీయుల తరఫున అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్, అమెరికా ప్రజలకు 250వ స్వాతంత్ర్య వార్షికోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. అమెరికా చరిత్రలో ఇది ఒక గొప్ప మైలురాయని పేర్కొంటూ, రాబోయే కాలం మరింత శాంతి, శ్రేయస్సు, అభివృద్ధితో కొనసాగాలని ఆకాంక్షించారు. అలాగే భారత్–అమెరికా వ్యూహాత్మక భాగస్వామ్యం కొత్త శిఖరాలను అధిరోహించాలని ఆశాభావం వ్యక్తం చేశారు.

ప్రధాని మోదీ సందేశానికి భారతదేశంలోని అమెరికా రాయబారి సెర్జియో గోర్ స్పందించారు. ఎక్స్ వేదికగా మోదీకి ధన్యవాదాలు తెలుపుతూ భారత్, అమెరికా జెండాల గుర్తులతో కృతజ్ఞతలు వ్యక్తం చేశారు.

అమెరికా ప్రథమ మహిళ మెలానియా ట్రంప్ కూడా స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. స్వేచ్ఛ అనేది కేవలం రాజ్యాంగ సూత్రం మాత్రమే కాదని, కొత్త ఆలోచనలు, వ్యాపారాలు, భయపడకుండా కలలను సాకారం చేసుకునే వ్యక్తిగత స్వేచ్ఛకు అది పునాదని పేర్కొన్నారు. 1776లో దేశ వ్యవస్థాపకులు పోరాడింది ఇదే స్వేచ్ఛ కోసమేనని ఆమె తన సందేశంలో వెల్లడించారు.

# ప్రధాని మోడీకి ఆన్‌లైన్ బెదిరింపులు

**'ఆస్ట్రేలియాకు వస్తే చంపేస్తాం' అంటూ సోషల్ మీడియాలో హెచ్చరిక**
**బెదిరింపులపై దర్యాప్తు ప్రారంభించిన ఆస్ట్రేలియా ఫెడరల్ పోలీసులు**

**బలగం టీవీ, హైదరాబాద్ బ్యూరో**

ప్రధాని నరేంద్ర మోదీ ఆస్ట్రేలియా పర్యటనకు ముందు ఆన్‌లైన్‌లో వచ్చిన బెదిరింపులు కలకలం రేపాయి. ఈ నెల 9న ఆస్ట్రేలియా పర్యటనకు వెళ్లనున్న నేపథ్యంలో, ఆయనను లక్ష్యంగా చేసుకుని సోషల్ మీడియాలో హత్య బెదిరింపులు రావడంతో ఆస్ట్రేలియా ఫెడరల్ పోలీసులు (ఏఎఫ్‌పీ) దర్యాప్తు ప్రారంభించారు.

జూలై 9న మెల్‌బోర్న్‌లోని మార్వెల్ స్టేడియంలో నిర్వహించనున్న లిలి'మెల్‌బోర్న్ మీట్స్ మోదీ'లిలి కమ్యూనిటీ కార్యక్రమానికి సంబంధించిన ఫేస్‌బుక్ పోస్టు కింద ఈ బెదిరింపు వ్యాఖ్య వెలుగుచూసింది. 'అబు ముస్తఫా' పేరుతో ఉన్న ఖాతా నుంచి కార్యక్రమం సందర్భంగా స్టేడియం పైకప్పును మూసివేయాలని, లేకపోతే మోదీ తన మరణం కోసమే ఆస్ట్రేలియాకు వస్తున్నట్లేనని హెచ్చరిస్తూ వ్యాఖ్య చేసినట్లు సమాచారం.ఈ బెదిరింపులకు సంబంధించి ఫిర్యాదు అందుకున్న ఆస్ట్రేలియా ఫెడరల్ పోలీసులు దర్యాప్తు చేపట్టారు. వ్యాఖ్య చేసిన ఖాతాకు సంబంధించిన ఐపీ అడ్రస్‌ను అధికారులు గుర్తించినట్లు సమాచారం. బెదిరింపుల వెనుక ఉన్న వ్యక్తులు, వారి ఉద్దేశాలపై పలు కోణాల్లో విచారణ కొనసాగుతోంది.

ఆస్ట్రేలియా పర్యటన సందర్భంగా ప్రధాని మోదీ ద్వైపాక్షిక సమావేశాలతో పాటు మెల్‌బోర్న్‌లోని కమ్యూనిటీ కార్యక్రమంలో పాల్గొననున్నారు. విదేశీ ప్రభుత్వాధినేతలకు వచ్చే భద్రతా ముప్పులను ఆస్ట్రేలియా అత్యంత తీవ్రంగా పరిగణిస్తుంది. ఈ నేపథ్యంలో ఆస్ట్రేలియా ఫెడరల్ పోలీసులు, రాష్ట్ర పోలీసు విభాగాలు, ప్రత్యేక భద్రతా బలగాలు సమన్వయంతో పర్యటనకు పటిష్ఠ భద్రతా ఏర్పాట్లు చేపట్టినట్లు తెలుస్తోంది.

# కవితకు ఈసీ షాక్

**'తెలంగాణ రక్షణ సేన' పేరు మార్చాలని ఆదేశంలిలి**
**15 రోజుల్లో ప్రత్యామ్నాయ పేర్లు ఇవ్వాలని సూచన..**
**న్యాయపోరాటమే మార్గమన్న కవిత**

**బలగం టీవీ, హైదరాబాద్ బ్యూరో**

బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత ప్రకటించిన కొత్త రాజకీయ పార్టీ లిలి'తెలంగాణ రక్షణ సేన' (టీఆర్ఎస్)లిలి పేరుపై కేంద్ర ఎన్నికల సంఘం అభ్యంతరం వ్యక్తం చేసింది. పార్టీ పేరును మార్చాలని ఆదేశిస్తూ, 15 రోజుల్లో మూడు ప్రత్యామ్నాయ పేర్లను సమర్పించాలని సూచించింది. లేని పక్షంలో పార్టీ రిజిస్ట్రేషన్ దరఖాస్తును మూసివేస్తామని హెచ్చరించింది.

'తెలంగాణ రక్షణ సేన' పేరుపై ప్రజల నుంచి అభ్యంతరాలు అందిన నేపథ్యంలో ఈ నిర్ణయం తీసుకున్నట్లు ఎన్నికల సంఘం పేర్కొంది. ప్రస్తుతం ప్రతిపాదించిన పేరుతో పార్టీ నమోదు ప్రక్రియ కొనసాగించడం సాధ్యం కాదని స్పష్టం చేసింది. పార్టీ పేరుకు సంబంధించి మూడు ప్రత్యామ్నాయాలను 15 రోజుల్లో సమర్పించాలని ఎన్నికల సంఘం ఆదేశించింది. సూచించిన గడువులోగా సవరణలు చేయకపోతే రిజిస్ట్రేషన్ దరఖాస్తును మూసివేస్తామని లేఖలో పేర్కొన్నట్లు సమాచారం.

**న్యాయపోరాటానికి సిద్ధం: కవిత**

ఎన్నికల సంఘం లేఖపై స్పందించిన కల్వకుంట్ల కవిత, తమకు వచ్చిన రెండు అధికారిక అభ్యంతరాలకు ఇప్పటికే సమాధానం ఇచ్చినట్లు తెలిపారు. కొత్త పేర్లు సమర్పించే ఉద్దేశం లేదని, ప్రస్తుతం ప్రతిపాదించిన పేరునే కొనసాగించేందుకు న్యాయపరంగా పోరాడతామని స్పష్టం చేశారు.

# అప్పులపై కాంగ్రెస్ కట్టుకథలు




**హామీల అమలు చేతగాకే**
**భట్టి విక్రమార్క లెక్కలు తప్పు**
**ఎక్కడైనా బహిరంగ చర్చకు సిద్ధమని సవాల్**

**బలగం టీవీ, హైదరాబాద్ బ్యూరో**

రాష్ట్ర అప్పుల విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వం తప్పుడు లెక్కలు చెబుతోందని, ఎన్నికల హామీలు, ఆరు గ్యారెంటీల అమలు చేయలేక అప్పులను సాకుగా చూపుతోందని బీఆర్ఎస్ ఎమ్మెల్యే, మాజీ మంత్రి టి. హరీశ్‌రావు ఆరోపించారు. తెలంగాణ భవన్‌లో శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు.

బీఆర్ఎస్ పదేళ్ల పాలనలో ప్రభుత్వం చేసిన మొత్తం అప్పు రూ.4.17 లక్షల కోట్లేనని హరీశ్‌రావు పేర్కొన్నారు. అయితే ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క రూ.8.21 లక్షల కోట్లుగా చూపిస్తూ ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత తీసుకున్న అప్పులను కూడా బీఆర్ఎస్ ఖాతాలో

మిగితా 2వ పేజీలో

# ఏడో రోజుకు సోనం వాంగ్‌చుక్ నిరాహార దీక్ష

**క్షీణిస్తున్న ఆరోగ్యం.. కేంద్రం స్పందించాలని డిమాండ్‌లిలి**
**జంతర్‌మంతర్‌లో కొనసాగుతున్న ఆందోళనలులిలి**




**బలగం టీవీ, హైదరాబాద్ బ్యూరో**

వాతావరణ ఉద్యమకారుడు సోనం వాంగ్‌చుక్ చేపట్టిన నిరాహార దీక్ష శనివారంతో ఏడో రోజుకు చేరుకుంది. ఢిల్లీలోని జంతర్‌మంతర్‌లో కొనసాగుతున్న ఈ ఆందోళన మధ్య వాంగ్‌చుక్ ఆరోగ్య పరిస్థితి వేగంగా క్షీణిస్తున్నట్లు కాక్‌రోచ్ జనతా పార్టీ (సీజేపీ) ఆందోళన వ్యక్తం చేసింది.

నిరాహార దీక్ష ప్రారంభించినప్పటి నుంచి సోనం వాంగ్‌చుక్ సుమారు ఐదు కిలోల బరువు కోల్పోయారని సీజేపీ ప్రతినిధులు తెలిపారు. ఆరోగ్య పరిస్థితి ఆందోళనకరంగా మారుతున్న నేపథ్యంలో వెంటనే కేంద్ర ప్రభుత్వం స్పందించి సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని కోరారు.వాంగ్‌చుక్ ఆరోగ్యానికి ఏదైనా హాని జరిగితే దానికి కేంద్ర ప్రభుత్వమే బాధ్యత వహించాల్సి ఉంటుందని సీజేపీ హెచ్చరించింది. నిరసనకారులతో ప్రభుత్వం చర్చలు జరిపి ఆందోళనకు ముగింపు పలికేలా చర్యలు చేపట్టాలని డిమాండ్ చేసింది.

జంతర్‌మంతర్‌లో వాంగ్‌చుక్‌కు మద్దతుగా వివిధ సామాజిక సంస్థలు, పర్యావరణ కార్యకర్తలు ఆందోళనలు కొనసాగిస్తున్నారు. ఆయన డిమాండ్లపై కేంద్ర ప్రభుత్వం సానుకూలంగా స్పందించాలని నిరసనకారులు కోరుతున్నారు.

# 20 నుంచి పార్లమెంట్ వర్షాకాల సమావేశాలు

**ఆగస్టు 13 వరకు 19 సమావేశాలు**

**బలగం టీవీ, న్యూఢిల్లీ**

పార్లమెంట్ వర్షాకాల సమావేశాలు ఈ నెల 20 నుంచి ఆగస్టు 13 వరకు నిర్వహించనున్నట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది. మొత్తం 25 రోజులపాటు కొనసాగే ఈ సమావేశాల్లో 19 సిట్టింగ్‌లు జరగనున్నాయి. ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల అనంతరం దేశ రాజకీయాల్లో చోటుచేసుకున్న మార్పుల నేపథ్యంలో ఈ సమావేశాలు ప్రాధాన్యం సంతరించుకున్నాయి.

**ఎన్‌డీఏకు పెరిగిన బలం**

పశ్చిమ బెంగాల్, అసోం, పుదుచ్చేరి అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ విజయాలతో అధికార ఎన్‌డీఏ కూటమి మరింత బలపడింది. మరోవైపు ప్రతిపక్ష శిబిరంలో రాజకీయ పరిణామాలు వేగంగా మారుతున్నాయి. తృణమూల్ కాంగ్రెస్, శివసేన (యూబీటీ)లో తిరుగుబాట్లు చోటుచేసుకోగా, తమిళనాడులో కాంగ్రెస్–డీఎంకే పొత్తు ముగిసి, టీవీకేతో కలిసి ప్రభుత్వం ఏర్పాటు చేసింది.

**మళ్లీ రాజ్యాంగ సవరణ బిల్లు**

గత పార్లమెంట్ సమావేశాల్లో లోక్‌సభలో రాజ్యాంగ సవరణ బిల్లు తిరస్కరణకు గురికావడం ప్రభుత్వానికి ఎదురుదెబ్బగా మారింది. 2029 నుంచి శాసనసభలు, పార్లమెంట్‌లో మహిళలకు రిజర్వేషన్లు అమలు చేయడంతో పాటు లోక్‌సభ స్థానాల సంఖ్య పెంపునకు ఉద్దేశించిన ఈ బిల్లును ప్రభుత్వం సవరణలతో మళ్లీ ప్రవేశపెట్టే అవకాశం ఉంది. అన్ని రాష్ట్రాలకు సమానంగా 50 శాతం లోక్‌సభ స్థానాలు పెంచే ప్రతిపాదనను పరిశీలిస్తున్నట్లు సమాచారం. జనాభా ప్రాతిపదికన స్థానాల పెంపుపై దక్షిణాది రాష్ట్రాలు ఆందోళన వ్యక్తం చేస్తున్న నేపథ్యంలో ఈ అంశంపై చర్చ జరిగే అవకాశం ఉంది.

తృణమూల్ కాంగ్రెస్, శివసేన (యూబీటీ)లో తిరుగుబాటు చేసిన ఎంపీల అంశం కూడా సమావేశాల్లో ప్రాధాన్యం పొందనుంది. ప్రత్యేక పార్లమెంటరీ గ్రూపులుగా గుర్తించాలని కోరుతూ తృణమూల్‌కు చెందిన 20 మంది, శివసేన (యూబీటీ)కి చెందిన ఆరుగురు లోక్‌సభ సభ్యులు చేసిన విజ్ఞప్తిపై స్పీకర్ ఓం బిర్లా నిర్ణయం వెలువడాల్సి ఉంది. కొత్తగా ఎన్నికైన, తిరిగి ఎన్నికైన సభ్యులు ప్రమాణ స్వీకారం చేయడంతో రాజ్యసభలో అధికార ఎన్‌డీఏ బలం మరింత పెరిగింది. తృణమూల్ కాంగ్రెస్‌కు చెందిన ముగ్గురు తిరుగుబాటు రాజ్యసభ సభ్యులు రాజీనామా చేయగా, త్వరలో జరిగే ఉప ఎన్నికలతో బీజేపీ బలం మరింత పెరిగే అవకాశం ఉందని రాజకీయ వర్గాలు భావిస్తున్నాయి.

ప్రభుత్వ సిఫారసు మేరకు రాష్ట్రపతి ద్రౌపది ముర్ము పార్లమెంట్ ఉభయ సభలను సమావేశపరుస్తున్నట్లు పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి కిరణ్ రిజిజు వెల్లడించారు. జాతీయ ప్రాధాన్యమున్న అంశాలపై సార్థక చర్చలు, నిర్ణయాల కోసం జూలై 20 నుంచి ఆగస్టు 13 వరకు వర్షాకాల సమావేశాలు నిర్వహించనున్నట్లు తెలిపారు.

# సెమీకండక్టర్ హబ్‌గా భారత్..

(మొదటి పేజీ తరువాయి)

పూర్తి స్థాయి కార్యకలాపాలు మొదలయ్యాయని తెలిపారు. శంకుస్థాపన నుంచి ఉత్పత్తి దశకు తీసుకువచ్చిన సంస్థ యాజమాన్యం, ఇంజినీర్లు, సాంకేతిక నిపుణులను అభినందించారు.

సనంద్‌లోని సీజీ సెమీ ప్లాంట్ కేవలం పారిశ్రామిక కేంద్రం మాత్రమే కాదని, భారత్, జపాన్, థాయిలాండ్ దేశాల మధ్య సాంకేతిక సహకారం, పరస్పర విశ్వాసం, భాగస్వామ్యానికి నిదర్శనమని మోదీ పేర్కొన్నారు. ఈ భాగస్వామ్యం భారత సెమీకండక్టర్ రంగానికి మరింత ఊతమివ్వనుందని ఆశాభావం వ్యక్తం చేశారు. దేశీయ సెమీకండక్టర్ తయారీని ప్రోత్సహించడం ద్వారా ఎలక్ట్రానిక్ దిగుమతులపై ఆధారాన్ని తగ్గించడం, భారీ స్థాయిలో ఉపాధి అవకాశాలు కల్పించడం ప్రభుత్వ లక్ష్యమని ప్రధాని తెలిపారు. అలాగే గ్లోబల్ చిప్ సరఫరా గొలుసులో భారత్ కీలక పాత్ర పోషించే స్థాయికి చేరుకుంటుందని విశ్వాసం వ్యక్తం చేశారు.

# డ్రగ్స్, గంజాయి నిర్మూలనకు ప్రత్యేక తనిఖీలు

**తంగళ్లపల్లి పరిధిలో నార్కోటిక్ జాగిలంతో సోదాలులిలి**

**సమాచారం అందిస్తే గోప్యత పాటిస్తామని పోలీసుల హామీ**

**బలగం టీవీ, రాజన్న సిరిసిల్ల**

లిలిసిరిసిల్ల, జూలై 5 (వార్త):లిలి రాజన్న సిరిసిల్ల జిల్లాలో డ్రగ్స్, గంజాయి నిర్మూలనకు పోలీసులు ప్రత్యేక చర్యలు చేపట్టారు. జిల్లా ఎస్పీ మహేష్ బి. గితే ఆదేశాల మేరకు ఆర్‌ఐ (అడ్మిన్) ఆధ్వర్యంలో నార్కోటిక్ జాగిలం సహాయంతో తంగళ్లపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో శనివారం ప్రత్యేక తనిఖీలు నిర్వహించారు.




తంగళ్లపల్లి మండలంలోని పలు కిరాణా దుకాణాలు, పాన్ షాపులు, విద్యాసంస్థల పరిసర ప్రాంతాలతో పాటు ప్రజా రద్దీ ప్రాంతాల్లో నార్కోటిక్ జాగిలంతో సోదాలు చేపట్టారు. జిల్లాలో మాదకద్రవ్యాల వినియోగం, అక్రమ రవాణా, క్రయవిక్రయాలను పూర్తిగా అరికట్టేందుకు కట్టుదిట్టమైన చర్యలు కొనసాగుతున్నాయని అధికారులు తెలిపారు.

డ్రగ్స్, గంజాయి వంటి మత్తు పదార్థాల వల్ల యువత భవిష్యత్తు దెబ్బతింటుందని అధికారులు పేర్కొన్నారు. మాదకద్రవ్యాల దుష్పరిణామాలపై విద్యార్థులు, యువత, ప్రజలకు అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. యువత మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలని, తల్లిదండ్రులు తమ పిల్లల ప్రవర్తనపై ఎప్పటికప్పుడు నిఘా ఉంచాలని సూచించారు. డ్రగ్స్ లేదా గంజాయి విక్రయం, రవాణా, వినియోగానికి సంబంధించిన సమాచారం తెలిసిన వెంటనే సమీప పోలీస్ స్టేషన్‌కు లేదా తెలంగాణ ఈగల్ ఫోర్స్ హెల్ప్‌లైన్ లిలి8712671111లిలికు సమాచారం అందించాలని పోలీసులు కోరారు. సమాచారం ఇచ్చిన వారి వివరాలను పూర్తిగా గోప్యంగా ఉంచుతామని హామీ ఇచ్చారు. జిల్లాలో మాదకద్రవ్యాల నిర్మూలన కోసం ప్రత్యేక తనిఖీలు నిరంతరం కొనసాగుతాయని వెల్లడించారు.

## జూలై 6న ఇండ్ల పట్టా ల కోసం జరిగే మహా ధర్నా కార్యక్రమాన్ని జయప్రదం చేయండి.

**ఈటీ నరసింహ**

**సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి.**

**బలగం టీవీ, హైదరాబాద్**

భారత కమ్యూనిస్టు పార్టీ హైదరాబాద్ జిల్లా కౌన్సిలర్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కటౌట్ ను ఆవిష్కరించుకోవడం జరిగింది. ఈ సందర్భంగా మాట్లాడుతూ గత కొన్ని సంవత్సరాలుగా ప్రభుత్వ మిగులు భూములలో పేద ప్రజలు కమ్యూనిస్టు పార్టీ నాయకత్వాన గుడిసెలు వేసుకొని నివాసం ఉంటున్నారు. వారు పట్టాల కోసం అనేక దఫాలుగా పోరాటాల నిర్వహించడం జరిగింది. ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ పార్టీ ఇండ్లు లేని వారందరికీ ఇల్లు కట్టించి పట్టాలు ఇస్తామని ప్రకటించింది . రెండున్నర సంవత్సరాలు గడిచినప్పటికిని ప్రాంతాలలో పేద ప్రజలు వేసుకున్నటువంటి గుడిసెలకు పట్టాలు ఇవ్వకపోవడం బాధాకరం. పట్టాలు ఇవ్వకపోగా మరొకవైపు వివిధ ప్రాంతాలలో పేద ప్రజలు వేసుకున్న గుడిసెలను తొలగిస్తున్నారు. కార్పొరేట్ కంపెనీల ప్రయోజనాల కోసం వేల ఎకరాల ప్రభుత్వ స్థలాలను కట్టబెడుతున్నారు. కానీ పేద ప్రజలకు పట్టాలు ఇవ్వడానికి మాత్రం సంకోచిస్తున్నారు. ఎక్కడైతే ప్రజల గుడిసెలు కూల్చారో అక్కడే ఇందిరమ్మ ఇండ్లు నిర్మించి ఇవ్వాలని అన్నారు.

వామపక్ష పార్టీల ఆధ్వర్యంలో ఇప్పటికే అన్ని జిల్లా కలెక్టరేట్ల కార్యాలయాల ముందు ఆందోళనలు నిర్వహించడం జరిగింది. అయినా ప్రభుత్వం స్పందించడం లేదు. ప్రభుత్వంపై మరింత ఒత్తిడి చేసి పేద ప్రజల హక్కులను కాపాడటం కోసం వామపక్ష పార్టీల ఆధ్వర్యంలో జులై ఆరో తారీఖున ఇందిరా పార్కు వద్ద జరిగే మహాధర్నా కార్యక్రమంలో ఇండ్లు లేని పేదలు గుడిసెలు వేసుకొని పట్టాలు లేని ప్రజలందరూ వేల సంఖ్యలో పాల్గొని ప్రభుత్వంపై తమ నిరసనను తెలియజేయాలని పిలుపునివ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిపిఐ హైదరాబాద్ జిల్లా కార్యదర్శి స్టాలిన్ తెలంగాణ ప్రజానాట్యమండలి రాష్ట్ర కార్యదర్శి పల్లె నరసింహ సిపిఐ హైదరాబాద్ జిల్లా కార్యవర్గ సభ్యులు పేర్ల కంటి శ్రీకాంత్ కౌన్సిల్ సభ్యులు చెట్టుకింది శ్రీనివాస్ ,ఏఐటీయూసీ ఆటో యూనియన్ హైదరాబాద్ జిల్లా అధ్యక్షులు అశోక్,సుశాంత్, జోసెఫ్ భాను, బాలరాజు,మురళి,రాములు తదితరులు పాల్గొన్నారు.

## తీవ్ర అనారోగ్యంతో జానపద కళాకారుడు మారం ప్రవీణ్ కుమార్ సాయం కోసం ఎదురుచూపులు

**బలగం టీవీ,వేములవాడ**

లిలివేములవాడ:లిలి వేములవాడకు చెందిన ప్రముఖ జానపద సీనియర్ కళాకారుడు మారం ప్రవీణ్ కుమార్ (పప్పి) తీవ్ర అనారోగ్యంతో బాధపడుతూ దాతల సహాయం కోసం ఎదురుచూస్తున్నారు. ఇటీవల అస్వస్థతకు గురైన ఆయనను కుటుంబ సభ్యులు కరీంనగర్‌లోని ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో చేర్పించారు. ప్రాథమిక చికిత్స అనంతరం మెరుగైన వైద్యం కోసం హైదరాబాద్‌లోని కార్పొరేట్ ఆసుపత్రికి తరలించాలని వైద్యులు సూచించినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. వైద్య చికిత్సకు సుమారు రూ.25 లక్షల నుంచి రూ.35 లక్షల వరకు ఖర్చు అవుతుందని వైద్యులు అంచనా వేయడంతో, అంతటి వ్యయాన్ని భరించే ఆర్థిక స్థోమత లేక కుటుంబ సభ్యులు ఆయనను తిరిగి ఇంటికి తీసుకువచ్చినట్లు సమాచారం. ప్రస్తుతం ఇంటి వద్దే చికిత్స పొందుతూ తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లు తెలిసింది.

కళారంగంలో విశేష సేవలందించిన ప్రవీణ్ కుమార్ సామాజిక సేవా కార్యక్రమాల్లోనూ చురుకుగా పాల్గొంటూ అనేక మందికి అండగా నిలిచారని స్థానికులు గుర్తుచేస్తున్నారు. ఎల్లప్పుడూ ఇతరుల కోసం ముందుండే కళాకారుడు నేడు ఇలాంటి క్లిష్ట పరిస్థితిని ఎదుర్కొనడం బాధాకరమని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రవీణ్ కుమార్ పూర్తిస్థాయిలో కోలుకోవాలంటే అత్యవసరంగా ఆర్థిక సహాయం అవసరమని 'మై వేములవాడ చారిటబుల్ ట్రస్ట్' ప్రతినిధులు తెలిపారు. మానవతా దృక్పథంతో దాతలు, ప్రజలు తమకు తోచిన ఆర్థిక సహాయాన్ని అందించి కళాకారుడి ప్రాణాలను కాపాడాలని వారు విజ్ఞప్తి చేశారు. విరాళాలు అందించదలచిన వారు ట్రస్ట్ గూగుల్ పే లేదా ఫోన్‌పే నంబర్ లిలి8985588060లిలికు పంపవచ్చని, సేకరించిన విరాళాలకు ట్రస్ట్ తరపున అదనపు నిధులు జతచేసి ప్రవీణ్ కుమార్ కుటుంబానికి అందజేస్తామని ట్రస్ట్ నిర్వాహకులు వెల్లడించారు.

# న్యాయ వ్యవస్థ బలోపేతానికి సంస్కరణలు అవసరం:

**ప్రభుత్వం--న్యాయ వ్యవస్థ మధ్య సమతుల్యత ఉండాలి**

**యువ న్యాయవాదులు నిరంతర అధ్యయనంతో రాణించాలి**

**మంత్రి వివేక్ వెంకటస్వామి**

**బలగం టీవీ, హైదరాబాద్**

హైదరాబాద్: ప్రజాస్వామ్య వ్యవస్థలో న్యాయ వ్యవస్థ మరింత బలోపేతం కావాలంటే న్యాయ సంస్కరణలు అవసరమని రాష్ట్ర కార్మిక, ఉపాధి, శిక్షణ ీ ఫ్యాక్టరీస్ మరియు గనుల శాఖ మంత్రి వివేక్ వెంకటస్వామి గారు అన్నారు. ప్రభుత్వం, న్యాయ వ్యవస్థ తమ పరిధిలో బలంగా పనిచేస్తూ సమతుల్యతను పాటించినప్పుడే ప్రజాస్వామ్య విలువలు మరింత బలపడతాయని పేర్కొన్నారు.

ఇండియన్ యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో హైదరాబాద్‌లోని ఫ్యాప్సిలో నిర్వహించిన నేషనల్ లీగల్ కాంక్లేవ్‌లో మంత్రి వివేక్ వెంకటస్వామి గారు ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఈ కార్యక్రమానికి టీపీసీసీ అధ్యక్షుడు, ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్ గారు, మంత్రులు పొన్నం ప్రభాకర్ గారు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఏఐసీసీ మహిళా కాంగ్రెస్ జాతీయ అధ్యక్షురాలు అల్కా లాంబ, ఇండియన్ యూత్ కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు ఉదయ్ భాను చిబ్, రాష్ట్ర యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు జక్కిడి శివచరణ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. దేశవ్యాప్తంగా వివిధ రాష్ట్రాల నుంచి న్యాయవాదులు, న్యాయ విద్యార్థులు, యువ కాంగ్రెస్ నాయకులు హాజరైన ఈ సదస్సులో రాజ్యాంగ పరిరక్షణ, న్యాయ వ్యవస్థ బలోపేతం, ప్రజాస్వామ్య విలువల పరిరక్షణతో పాటు సమకాలీన న్యాయ అంశాలపై విస్తృతంగా చర్చించారు.

ఈ సందర్భంగా మంత్రి వివేక్ వెంకటస్వామి గారు మాట్లాడుతూ.. రాజకీయాలు, మీడియా సహా అనేక రంగాల్లో కాలాన ుగుణంగా సంస్కరణలు వస్తున్నాయని, న్యాయ వ్యవస్థలోనూ అవసరమైన సంస్కరణలపై విస్తృత చర్చ జరగాల్సిన అవసరం ఉందన్నారు. న్యాయ వ్యవస్థ బలహీనంగా ఉన్నప్పుడు ప్రభుత్వాలు బలపడతాయని, అందువల్ల ప్రభుత్వం--న్యాయ వ్యవస్థ మధ్య సమతుల్యత అత్యంత కీలకమని పేర్కొన్నారు. న్యాయ సంస్కరణలపై ఈ వేదిక లోతైన చర్చ జరిపి, న్యాయ వ్యవస్థను మరింత పటిష్ఠం చేసే దిశగా సూచనలు చేయాలని కోరారు.

స్వాతంత్ర్య ఉద్యమంలో న్యాయవాదులు కీలక పాత్ర పోషించారని మంత్రి గుర్తుచేశారు. కాంగ్రెస్ ఆధ్వర్యంలో సాగిన స్వాతంత్ర్య పోరాటంలో అనేక మంది న్యాయవాదులు ఉద్యమకారుల తరపున కేసులు వాదించి విజయాలు సాధించారని తెలిపారు. న్యాయవాద వృత్తిలో ఒక అంశాన్ని అనుకూల, ప్రతికూల కోణాల్లో పరిశీలించే అవకాశం ఉంటుందని, తద్వారా సమాజంలోని సమస్యలపై సమగ్ర దృక్పథం ఏర్పడుతుందన్నారు.

యువ న్యాయవాదులు నిరంతరం అధ్యయనం చేయాలని మంత్రి సూచించారు. కోర్టుల్లో కేసుల వాదనలు వినడం, న్యాయపరమైన అంశాలను లోతుగా అధ్యయనం చేయడం, ఎక్కువ కేస్ స్టడీస్ చదవడం ద్వారా వృత్తిపరమైన పునాది బలపడుతుందని చెప్పారు. యూత్ కాంగ్రెస్ కల్పించిన ఈ అవకాశాన్ని యువ న్యాయవాదులు సద్వినియోగం చేసుకొని న్యాయ రంగంలో ఉన్నత స్థాయికి ఎదగాలని మంత్రి వివేక్ వెంకటస్వామి పిలుపునిచ్చారు.

# నాచారం డీపీఎస్‌లో 'గ్లో పీస్' అంతర్జాతీయ సదస్సు

**విశ్వశాంతి స్థాపనలో ప్రధాని మోడీ ప్రపంచానికి ఏకైక ఆశాకిరణం**

**బిజెపి తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు శ్రీ ఎన్.రాంచందర్ రావు.**

**బలగం టీవి, హైదరాబాద్**

ప్రస్తుత అంతర్జాతీయ సంక్షోభ పరిస్థితుల్లో ప్రపంచవ్యాప్తంగా శాంతిని నెలకొల్పడానికి భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీ గారే ఏకైక ఆశాకిరణమని, యావత్ ప్రపంచం వారి వైపే ఆశగా చూస్తోందని బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు ఎన్. రాంచందర్ రావు గారు పేర్కొన్నారు. హైదరాబాద్ నాచారంలోని ఢిల్లీ పబ్లిక్ స్కూల్ ఆవరణలో వేలాది మంది విద్యార్థులు, తల్లిదండ్రులు, యువత, ఉపాధ్యాయులు మరియు ఆధ్యాత్మిక గురువుల భారీ భాగస్వామ్యంతో నిర్వహించిన ప్రతిష్ఠాత్మక 'గ్లో పీస్' అంతర్జాతీయ శాంతి సదస్సులో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఔట్సోర్సింగ్ ఉద్యోగుల పట్ల అనుసరిస్తున్న వైఖరి పూర్తిగా నిర్లక్ష్యపూరితంగా, బాధ్యతారహితంగా మారింది. ముఖ్యమంత్రి ప్రతి నెల మొదటి తేదీన జీతాలు చెల్లించాలని ఆదేశాలు జారీ చేసినట్లు ప్రచారం చేసుకుంటున్నారు. అయితే క్షేత్రస్థాయిలో పరిస్థితి పూర్తిగా భిన్నంగా ఉంది. ముఖ్యమంత్రి ఆదేశాలు కాగితాలకే పరిమితమయ్యాయా? లేక అధికార యంత్రాంగంపై ప్రభుత్వానికి నియంత్రణ లేదా? అనే ప్రశ్నలకు ప్రభుత్వం సమాధానం చెప్పాలి.

రాష్ట్రవ్యాప్తంగా వేలాది మంది ఔట్సోర్సింగ్ ఉద్యోగులు నెలల తరబడి జీతాలు లేక కుటుంబాలను పోషించలేని పరిస్థితికి చేరుకున్నారు. ఒక ఉద్యోగి తన పిల్లల ఫీజులు చెల్లించలేకపోతున్నాడు, మరొకరు ఇంటి అద్దె చెల్లించలేకపోతున్నారు, ఇంక...

# టెలిగ్రామ్‌కు కేంద్రం నోటీసులు

**పైరసీ కంటెంట్‌ను తొలగించాలని టెలిగ్రామ్‌కు కేంద్రం ఆదేశాలు**

**తీసుకున్న చర్యలపై 15 రోజుల్లో నివేదిక ఇవ్వాలని సమాచార, ప్రసార శాఖ నోటీసు**

**బలగం టీవి, హైదరాబాద్**

ప్రముఖ మెసేజింగ్ యాప్ టెలిగ్రామ్‌కు కేంద్ర ప్రభుత్వం నోటీసులు జారీ చేసింది. తమ ప్లాట్‌ఫామ్ ద్వారా విస్తృతంగా వ్యాప్తి చెందుతున్న పైరసీ సినిమాలు, ఓటీటీ కంటెంట్, ఇతర ఆడియో–విజువల్ కంటెంట్‌ను వెంటనే నియంత్రించాలని టెలిగ్రామ్‌ను ఆదేశించింది. ఈ దిశగా ఇప్పటివరకు తీసుకున్న చర్యలపై 15 రోజుల్లోగా సమగ్ర నివేదిక సమర్పించాలని టెలిగ్రామ్‌ను కోరింది. ఇకపై పైరసీ కంటెంట్‌ను గుర్తించి తొలగించే బాధ్యత పూర్తిగా ప్లాట్‌ఫామ్‌పైనే ఉంటుందని అధికారులు స్పష్టం చేశారు.

ఇప్పటి వరకు ఫిర్యాదులు వచ్చిన తర్వాత ఒక్కో ఛానెల్‌ను తొలగించే విధానాన్ని అనుసరిస్తున్న టెలిగ్రామ్ ఇకపై ఆ విధానాన్ని కొనసాగించరాదని మంత్రిత్వ శాఖ స్పష్టం చేసింది. ప్రభుత్వం లేదా హక్కుదారులు ఒక్కో పైరసీ ఛానెల్‌ను గుర్తించి తెలియజేసే వరకు వేచి ఉండకుండా, టెలిగ్రామ్ స్వయంగా తన ప్లాట్‌ఫామ్‌ను నిరంతరం పర్యవేక్షించి, చట్టవిరుద్ధ కంటెంట్‌ను గుర్తించి తొలగించే వ్యవస్థను ఏర్పాటు చేయాలని సూచించింది. కేవలం ఫిర్యాదు అందిన తర్వాత చర్యలు తీసుకోవడం ద్వారా ప్లాట్‌ఫామ్ తన బాధ్యతను నిర్వర్తించినట్లు కాదని కేంద్రం పేర్కొంది. సమాచార సాంకేతిక చట్టం–2000, ఐటీ నిబంధనలు–2021 ప్రకారం మధ్యవర్తిగా టెలిగ్రామ్ తగిన జాఫిర్యాదులు ఎంత సమయంలో పరిష్కరిస్తున్నారు?

ఫిర్యాదులు ఎంత సమయంలో పరిష్కరిస్తున్నారు, ఎలాంటి యంత్రాంగాన్ని వినియోగిస్తున్నారు అనే వివరాలను నివేదికలో పొందుపరచాలని సూచించినట్లు సమాచారం. ప్రభుత్వం తాజా చర్య వెనుక ప్రధాన ఉద్దేశం దేశంలోని చలనచిత్ర పరిశ్రమ, ఓటీటీ రంగం, ప్రసార సంస్థలు, నిర్మాతలు, పంపిణీదారులు, డిజిటల్ కంటెంట్ సృష్టికర్తల ఆర్థిక ప్రయోజనాలను కాపాడటమేనని అధికారులు తెలిపారు. పైరసీ కారణంగా సృజనాత్మక రంగానికి భారీ నష్టం జరుగుతోందని, దీనిని అరికట్టేందుకు ప్లాట్‌ఫారమ్‌లను మరింత బాధ్యతాయుతంగా మార్చే దిశగా ప్రభుత్వం అడుగులు వేస్తోందన్నారు.

చట్టవిరుద్ధ కంటెంట్?పై వెంటనే చర్యలు

నీట్ రీ–ఎగ్జామ్? సమయంలో ప్రశ్నపత్రాల లీకేజీకి అవకాశం లేకుండా ముందుజాగ్రత్త చర్యగా గత జూన్‌లో టెలిగ్రామ్ సేవలను భారత్‌లో తాత్కాలికంగా పరిమితం చేసిన విషయాన్ని కూడా అధికారులు గుర్తు చేశారు. ఆ అనుభవం తర్వాత డిజిటల్ ప్లాట్‌ఫారమ్‌ల బాధ్యతపై ప్రభుత్వం మరింత కఠిన వైఖరి అవలంబిస్తున్నట్లు తెలుస్తోంది. కాపీరైట్ ఉల్లంఘన అనేది కేవలం సివిల్ నేరం మాత్రమే కాదని, 'కాపీరైట్ చట్టం–1957', 'సినిమాటోగ్రాఫ్ చట్టం–1952' ప్రకారం అది క్రిమినల్ నేరంగా కూడా పరిగణిస్తారని సమాచార, ప్రసార మంత్రిత్వ శాఖ టెలిగ్రామ్‌కు గుర్తు చేసినట్లు సమాచారం. అందుకే చట్టవిరుద్ధంగా సినిమాలు, వెబ్‌సిరీస్‌లు, ఇతర కంటెంట్‌ను ప్రసారం చేసే ఛానెల్‌లపై వెంటనే చర్యలు తీసుకోవాల్సిన బాధ్యత ప్లాట్‌ఫామ్‌పై ఉందని పేర్కొంది. ఐటీ చట్టం–2000, ఐటీ నిబంధనలు–2021 ప్రకారం "డ్యూ డిలిజెన్స్" (తగిన జాగ్రత్తలు) పాటించడం ప్రతి మధ్యవర్తి సంస్థకు తప్పనిసరి అని కేంద్రం స్పష్టం చేసింది. కేవలం ఫిర్యాదు వచ్చిన తర్వాత స్పందించడం సరిపోదని, చట్టవిరుద్ధ కంటెంట్‌ను ముందుగానే గుర్తించి నిరోధించే సమర్థ వ్యవస్థను ఏర్పాటు చేయాలని సూచించింది.

మెటాపై కేంద్రం నియంత్రణ

మెటాపై కేంద్రం ఇటీవల తీసుకున్న నియంత్రణ చర్యలు కట్టుదిట్టం చేస్తున్న నేపథ్యంలో టెలిగ్రామ్‌కు ఈ నోటీసు ప్రాధాన్యత సంతరించుకుంది. ఇటీవల వాట్సాప్‌లో ప్రతిపాదిత యూజర్‌నేమ్ ఫీచర్‌పై కేంద్ర ఎలక్ట్రానిక్స్, సమాచార సాంకేతిక మంత్రిత్వ శాఖ (మీవటీ) మెటాకు నోటీసు జారీ చేసింది. అలాగే, ఇన్‌స్టాగ్రామ్‌లో చిన్నారులకు సంబంధించిన అనుచిత ప్రకటనల అంశంపై కూడా మెటా నుంచి వివరణ కోరింది. ఇలాంటి వరుస చర్యలతో డిజిటల్ ప్లాట్‌ఫారమ్‌లు భారత చట్టాలు, ఐటీ నిబంధనలను కచ్చితంగా పాటించాలని కేంద్ర ప్రభుత్వం స్పష్టం చేస్తోంది. నిషేధంపై టెలిగ్రామ్ పిటిషన్– తీర్పు రిజర్వ్ చేసిన దిల్లీ హైకోర్టు

# మహనీయుల ఆశయాల సాధనకు ప్రభుత్వం కట్టుబడి ఉంది:

**మంత్రి పొన్నం ప్రభాకర్లిలి**

**లిదొడ్డి కొమరయ్య 80వ వర్ధంతి సందర్భంగా నివాళులులిలి**

**సామాజిక న్యాయం, విద్య ద్వారానే సమగ్ర అభివృద్ధి సాధ్యమని వ్యాఖ్యలిలి**

**బలగం టీవి, హైదరాబాద్**

మహనీయుల ఆశయాలకు అనుగుణంగా రాష్ట్రంలోని ప్రతి వర్గానికి అభివృద్ధి ఫలాలు అందేలా ప్రభుత్వం కృషి చేస్తోందని రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట యోధుడు దొడ్డి కొమరయ్య 80వ వర్ధంతి సందర్భంగా శనివారం రవీంద్రభారతిలో బీసీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన పాల్గొని దొడ్డి కొమరయ్య చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.



ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ దొడ్డి కొమరయ్య ఆశయాలు, సమానత్వం, ఆత్మగౌరవం, సామాజిక న్యాయం వంటి విలువలను పరిరక్షించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని అన్నారు. వెనుకబడిన వర్గాల అభ్యున్నతి, రైతు సంక్షేమం, సమగ్ర అభివృద్ధి లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం పలు సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తోందని తెలిపారు. మహనీయుల ఆశయాలను భావితరాలకు చేరవేయడం, సమ సమాజ నిర్మాణానికి కృషి చేయడం అవసరమని మంత్రి పేర్కొన్నారు. దొడ్డి కొమరయ్య పోరాట స్ఫూర్తిని యువత ఆదర్శంగా తీసుకోవాలని పిలుపునిచ్చారు.

గతంలో భూములు, ఆర్థిక వనరులే అభివృద్ధికి ప్రధాన ఆధారాలుగా ఉండేవని, ప్రస్తుతం విద్యే గొప్ప ఆస్తిగా మారిందని పొన్నం ప్రభాకర్ అన్నారు. ఇటీవల నిర్వహించిన కుల సర్వేలో ఉన్నత విద్యను అభ్యసించిన కుటుంబాలు సామాజిక, ఆర్థికంగా మెరుగైన స్థితిలో ఉన్నట్లు గుర్తించామని చెప్పారు. అన్ని రంగాల్లో పురోగతి సాధించాలంటే విద్యకు ప్రాధాన్యం ఇవ్వాలని సూచించారు.

కార్యక్రమం సందర్భంగా దొడ్డి కొమరయ్య సోదరుని కుమారుడు దొడ్డి బిక్షపతి వైద్య చికిత్సల కోసం కురుమ సంఘం ట్రస్టు తరపున రూ.50 వేల ఆర్థిక సాయం చెక్కును మంత్రి అందజేశారు. కార్యక్రమంలో ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య, మాజీ ఎమ్మెల్సీ ఎగే మల్లేశం, గొర్రెల అభివృద్ధి సంస్థ చైర్‌పర్సన్ సరిత తిరుపతయ్య, బీసీ సంక్షేమ శాఖ కార్యదర్శి బాల మాయాదేవి, ఎండీ మల్లయ్య బట్టు, దొడ్డి కొమరయ్య ఉత్సవ కమిటీ చైర్మన్ డాక్టర్ జంగిటి కమలాకర్, వైస్ చైర్మన్ డాక్టర్ కంకల ఎలేందర్‌తో పాటు పలువురు ప్రజాప్రతినిధులు, కురుమ సంఘం నాయకులు పాల్గొన్నారు.

# అప్పులపై కాంగ్రెస్ కట్టుకథలు

(మొదటి పేజీ తరువాయి)

కలిపి చూపుతున్నారని ఆరోపించారు.

తాము అప్పులు చేసి ఆస్తులు సృష్టించామని హరీశ్‌రావు అన్నారు. కాళేశ్వరం, మిషన్ భగీరథ, పాలమూరు–రంగారెడ్డి, సీతారామ ప్రాజెక్టులతో పాటు జిల్లాకో వైద్య కళాశాల ఏర్పాటు చేశామని తెలిపారు. రైతుబంధు, రైతు బీమా, రుణమాఫీ, ఉచిత విద్యుత్ వంటి సంక్షేమ కార్యక్రమాలకు భారీగా నిధులు వెచ్చించామని వివరించారు.

కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో తీసుకున్న అప్పుల విషయంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క వేర్వేరు లెక్కలు చెబుతున్నారని హరీశ్‌రావు ఆరోపించారు. ప్రభుత్వ అధికారిక పత్రాల్లోనే విభిన్న గణాంకాలు ఉన్నాయని పేర్కొంటూ వాటిపై స్పష్టత ఇవ్వాలని డిమాండ్ చేశారు.కొత్త రుణాల సమీకరణలో ప్రభుత్వం బ్రోకర్లకు భారీ మొత్తంలో కమిషన్లు చెల్లిస్తోందని హరీశ్‌రావు ఆరోపించారు. కార్పొరేషన్ల ద్వారా వేల కోట్ల రూపాయల రుణాలు తీసుకొచ్చేందుకు బ్రోకరేజీ పేరుతో ప్రజాధనాన్ని దుర్వినియోగం చేస్తున్నారని విమర్శించారు.

కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్రంలో రియల్ ఎస్టేట్ రంగం తీవ్ర మందగమనంలోకి వెళ్లిందని హరీశ్‌రావు అన్నారు. ప్రభుత్వ విధానాలు, హైడ్రా చర్యల కారణంగా నిర్మాణ రంగంతో పాటు అనుబంధ వ్యాపారాలు కూడా తీవ్రంగా నష్టపోయాయని ఆరోపించారు.

సింగరేణిలో బొగ్గు, సోలార్ విద్యుత్, పేలుడు పదార్థాల కొనుగోళ్లలో అవకతవకలు జరిగాయని హరీశ్‌రావు ఆరోపించారు. ఈ అంశాలపై ప్రభుత్వం సమగ్ర విచారణ చేపట్టాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర అప్పులపై ప్రభుత్వం చెబుతున్న గణాంకాలను పత్రాల రూపంలో ప్రజల ముందుకు తీసుకెళ్తామని తెలిపారు.

# పేద విద్యార్థులకు కార్పొరేట్ స్థాయి విద్యే లక్ష్యం..



**-నైపుణ్యాభివృద్ధికి ప్రాధాన్యత.. అడ్వాన్స్‌డ్ టెక్నాలజీ సెంటర్ల ఏర్పాటు**

**- ప్రభుత్వ ఆది శ్రీనివాస్**

**బలగం టీవీ, రాజన్న సిరిసిల్ల**

పేద విద్యార్థులకు కార్పొరేట్ స్థాయి విద్యే లక్ష్యముగా హైదారాబాద్, ఢిల్లీ పబ్లిక్ స్కూల్ తరహాలో తెలంగాణ పబ్లిక్ స్కూల్ లను ఏర్పాటు చేయనున్నామని ప్రభుత్వ ఆది శ్రీనివాస్ అన్నారు. వేములవాడ నియోజకవర్గంలోని చందుర్తి మండలం మూడపల్లిలో టీజీఈడబ్ల్యూ ఐడీసీ ఆధ్వర్యంలో రూ.200 కోట్ల వ్యయంతో నిర్మిస్తున్న అత్యంత ప్రతిష్టాత్మకమైన 'యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్' నిర్మాణానికి శనివారం భూమి పూజ కార్యక్రమానికి ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ ముఖ్య అతిథులుగా హాజరై భూమి పూజ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో రాష్ట్ర విద్యా విధానంలో సమూల మార్పులు వస్తున్నాయని తెలిపారు. పేద విద్యార్థులకు కార్పొరేట్ స్థాయిలో నాణ్యమైన విద్యను అందించడమే ప్రభుత్వ ధ్యేయమని పేర్కొన్నారు. మూడపల్లిలో నిర్మించనున్న ఈ పాఠశాల ద్వారా 2,600 మంది విద్యార్థులకు అద్భుతమైన విద్యావకాశాలు అందుతాయని, 18 నెలల్లోగా పనులు పూర్తి చేస్తామని వెల్లడించారు. విద్యార్థుల కోసం డైట్, కాస్మోటిక్ చార్జీలను పెంచి, నాణ్యమైన భోజనాన్ని ప్రభుత్వం అందిస్తోందని చేశారు.?విద్యతో పాటు ఉపాధి కల్పనపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందని, రుద్రంగిలో రూ.46 కోట్లతో అడ్వాన్స్‌డ్ టెక్నాలజీ సెంటర్ (ఏటీసీ) నిర్మాణానికి టెండర్లు పూర్తయ్యాయని, ఇక్కడ ఆరు రకాల కోర్సులలో శిక్షణ పొంది యువత ఉపాధి పొందే అవకాశం ఉందని అన్నారు . దీనితో పాటు వేములవాడ నియోజకవర్గంలో త్వరలోనే 'తెలంగాణ పబ్లిక్ స్కూల్' ఏర్పాటు చేయనున్నట్లు ప్రకటించారు.

రూ.150 కోట్లతో రాజన్న ఆలయ అభివృద్ధి, 40 ఎకరాల్లో అత్యాధునిక గోశాల నిర్మాణం జరుగుతున్నాయని తెలిపారు. అలాగే, మర్రిపల్లిలో రూ.40 కోట్లతో రైతు విజ్ఞాన కేంద్రం ఏర్పాటు, భీమారం, మేడిపల్లి, కథలాపూర్ మండలాలకు సాగునీటి సౌకర్యం, మరియు మూలవాగుపై బ్రిడ్జి పనులు వేగంగా జరుగుతున్నాయని అన్నారు . మొత్తంగా రూ.1000 కోట్ల నిధులతో జిల్లాను అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తున్నామని, ప్రజలు ఈ పురోగతిలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.

**సౌకర్యాల కల్పనలో పక్కా ప్రణాళిక: జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్**

జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ, మూడపల్లిలో ఎంపిక చేసిన స్థలం విద్యార్థులకు, తల్లిదండ్రులకు ఎంతో అనువుగా ఉందని తెలిపారు. పాఠశాలలో అత్యాధునిక ల్యాబ్‌లు, డైనింగ్ హాళ్లు, వసతి గదులు అందుబాటులో ఉంటాయని అన్నారు . రాష్ట్రవ్యాప్తంగా రెసిడెన్షియల్ పాఠశాలల్లో విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించేందుకు కామన్ మెనూ అమలు చేస్తున్నామని, దీనిని అధికారులు నిరంతరం పర్యవేక్షిస్తున్నారని పేర్కొన్నారు. విద్యార్థులు ప్రభుత్వ వసతులను సద్వినియోగం చేసుకుని ఉన్నత స్థానాలకు ఎదగాలని ఆకాంక్షించారు.

టీజీఈడబ్ల్యూ ఐడీసీ ఎండీ గణపతి రెడ్డి మాట్లాడుతూ, రాష్ట్రవ్యాప్తంగా 105 పాఠశాలలు మంజూరు కాగా, ఇప్పటికే 60 చోట్ల పనులు ప్రారంభమయ్యాయని, నిర్ణీత సమయంలోగా వీటిని పూర్తి చేస్తామని స్పష్టం చేశారు.కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ నాగుల సత్యనారాయణ గౌడ్, వేములవాడ మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు, మార్కెట్ కమిటీ చైర్మన్లు, మున్సిపల్ వైస్ చైర్మన్ నరాల శేఖర్, ఆత్మ కమిటీ చైర్మన్ ముకుందరెడ్డి, టీజీఈడబ్ల్యూ ఐడీసీ ఎస్ఈ రవీందర్, ఈఈ అశోక్ కుమార్, వేములవాడ ఆర్డీఓ కే ఎస్ బీ కుమారి, తహసిల్దార్ భూపతి, ఏఈ శ్రీకాంత్, సర్పంచ్ మల్లీశ్వరి తదితరులు పాల్గొన్నారు.

## తీరని కడుపునొప్పి.. ఉరేసుకుని యువకుడు ఆత్మహత్య

**బలగం టీవీ, బోయినిపల్లి, :**



తీవ్రమైన కడుపునొప్పిని భరించలేక మనస్తాపానికి గురైన ఒక యువకుడు ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకున్న విషాదకర ఘటన రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినిపల్లి మండలంలో చోటుచేసుకుంది.స్థానికులు, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం కొత్తపేట గ్రామానికి చెందిన న్యాలపల్లి వంశీకృష్ణ (26) గత కొంతకాలంగా తీవ్రమైన కడుపునొప్పితో బాధపడుతున్నాడని,ఈ క్రమంలోనే శనివారం వంశీకృష్ణ తన అమ్మమ్మ నివసిస్తున్న మానువాడ గ్రామానికి వెళ్లాడని,అక్కడ ఎవరూ లేని సమయంలో తీవ్రమైన అనారోగ్య బాధను తట్టుకోలేక, ఇంట్లోని దూలానికి చీరతో ఉరివేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడని తెలిపారు.?ఈ ఘటనపై మృతుడి తల్లి న్యాలపల్లి మంజుల ఇచ్చిన ఫిర్యాదు మేరకు వేములవాడ రూరల్ సీఐ ఎం. శ్రీనివాస్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.



## రైతాంగ పోరాటానికి దొడ్డి కొమురయ్య త్యాగం స్ఫూర్తిదాయకం..

**- కలెక్టర్ గరిమ అగ్రవాల్**

**బలగం టీవీ,రాజన్న సిరిసిల్ల,**

తెలంగా ణ రైతాంగ సాయుధ పోరాటంలో దొడ్డి కొమురయ్య త్యాగం నేటి తరాలకు స్ఫూర్తిదాయకమని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ పేర్కొన్నారు.శనివారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో బీసీ అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన దొడ్డి కొమురయ్య వర్ధంతి కార్యక్రమంలో ఆయన చిత్రాపటానికి పూలమాల వేసి కలెక్టర్ నివాళులర్పించారు.

ఈ సందర్భంగా కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ, దొడ్డి కొమురయ్య పోరాటం తెలంగాణ చరిత్రలో నిలిచిపోయిందన్నారు. అణగారిన వర్గాల హక్కుల సాధన కోసం ఆయన త్యాగనిరతి ప్రతి ఒక్కరికీ స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. సమాజ అభ్యున్నతి కోసం నిబద్ధతతో పనిచేయడమే ఆయనకు నిజమైన నివాళి అని అన్నారు. కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి జయశ్రీ, బీసీ అభివృద్ధి శాఖ అధికారి సౌజన్య, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ స్వప్న, కురుమ సంఘం ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.


# ఓటరు నమోదులో అలసత్వం వద్దు..

**-అర్హులైన ప్రతి ఒక్కరి ఓటు హక్కును కాపాడాలి -మాజీ ఎమ్మెల్యే సుంకె రవిశంకర్**

**బలగం టీవీ, బోయినిపల్లి**

ప్రస్తుతం జరుగుతున్న ఓటరు జాబితా ప్రత్యేక సవరణ (సర్) ప్రక్రియలో బూత్ లెవెల్ ఏజెంట్లు ఎటువంటి అలసత్వానికి తావు ఇవ్వకుండా బాధ్యతాయుతంగా పనిచేయాలని చొప్పదండి మాజీ ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ పిలుపునిచ్చారు. రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినిపల్లి మండల కేంద్రంలోని బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో, చొప్పదండి నియోజకవర్గంలోని 23 గ్రామాల బిఆర్ఎస్ బూత్ లెవెల్ ఏజెంట్లతో శనివారం అవగాహన సదస్సు నిర్వహించారు, ఈ సమావేశనికి ముఖ్య అతిథిగా

సుంకె రవిశంకర్ మాట్లాడుతూ, ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు అత్యంత కీలకమైనదని, అర్హులైన ప్రతి ఓటరు వివరాలు సక్రమంగా నమోదు అయ్యేలా చూడాల్సిన బాధ్యత కార్యకర్తలపైనే ఉందన్నారు. బిఆర్ఎస్ క్యాడర్ ప్రతి గడపగడపకు వెళ్లి ఓటరు జాబితాను క్షుణ్ణంగా పరిశీలించాలని, నిర్లక్ష్యం వల్ల అర్హులైన ఎవరైనా ఓటు హక్కును కోల్పోతే అది ప్రజాస్వామ్యానికి తీరని నష్టమని హెచ్చరించారు. ఎన్నికల సంఘం జారీ చేసిన మార్గదర్శకాలను తూచా తప్పకుండా పాటిస్తూ, కొత్త ఓటర్ల గుర్తింపు, ఓటర్ల జాబితాలో సవరణలు, బిఎల్వోలతో సమన్వయం వంటి అంశాలపై క్షేత్రస్థాయిలో అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ముఖ్యంగా, ఇంటింటి పర్యటనలు చేస్తూ కుటుంబాల వారీగా ఓటర్ల చెక్ లిస్ట్ తయారు చేసుకోవాలని దిశానిర్దేశం చేశారు. భవిష్యత్తులో తిరిగి కెసిఆర్‌ను ముఖ్యమంత్రిని చేసుకోవాలన్న లక్ష్యాన్ని చేరుకోవడంలో బూత్ లెవెల్ ఏజెంట్ల పాత్ర ఎంతో కీలకమని, ఆ దిశగా ప్రతి



ఏజెంట్ చిత్తశుద్ధితో పనిచేసి పార్టీ విజయానికి పునాదులు వేయాలని ఉద్బోధించారు.





## దశాబ్ద కాలంగా అందని ద్రాక్షే.. రత్నంపేటలో మహిళా సంఘం భవనం..

**-యుద్ధ ప్రాతిపదికన నిధులు మంజూరు చేయాలి:**

**బలగం టీవీ, బోయినిపల్లి**

రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినిపల్లి మండలం రత్నంపేట గ్రామంలో అభివృద్ధి నినాదాలు బోర్డులకే పరిమితమవుతున్నాయి. దశాబ్ద కాలంగా పాలకులు మారుతున్నా, గ్రామంలో కనీస మౌలిక వసతుల కల్పనలో నిర్లక్ష్యమే రాజ్యమేలుతోంది. ముఖ్యంగా గ్రామంలో మహిళా సంఘం భవనం కొద్ది సంవత్సరాలుగా పూర్తి నిర్మాణం చేసుకోకపోవడం పాలకుల వైఫల్యానికి, చిత్తశుద్ధి లేని పాలనకు నిలువుటద్దమని సిపిఎం మండల కన్వీనర్ గురిజాల శ్రీధర్ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు.

శనివారం గ్రామస్తులతో కలిసి గురిజాల శ్రీధర్ మాట్లాడుతూ.. మహిళల ఆర్థిక, సామాజిక సాధికారత కోసం ప్రభుత్వం మహిళా సంఘం భవనాలను నిర్మిస్తుంటే, రత్నంపేటలో మాత్రం దానికి భిన్నమైన పరిస్థితులు నెలకొన్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. స్థానిక మహిళలు సమావేశాలు నిర్వహించుకోవడానికి, సంఘం కార్యకలాపాలు చూసుకోవడానికి కనీస సౌకర్యం లేక అవస్థలు పడుతున్నారని గుర్తుచేశారు. ఇప్పటికైనా స్థానిక ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం, కలెక్టర్ యుద్ధ ప్రాతిపదికన నిధులు మంజూరు చేసి మహిళల కష్టాలను తీర్చాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో గ్రామస్తులను ఏకం చేసి పెద్ద ఎత్తున ఆందోళన చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మారా శంకరవ్వ, ఎదురుగట్ల పద్మ, ఎదురుగట్ల రాజవ్వ, మార మైసయ్య, రామంచ ఎల్లయ్య, ఎలగుర్తి మల్లయ్యలతో పాటు పలువురు గ్రామస్తులు పాల్గొన్నారు.

# పుస్తకాల ప్రపంచానికి బడితండా స్వాగతం..

**- లైబ్రరీ ఏర్పాటుకు సన్నాహాలు..**

**- మౌలిక వసతులను పరిశీలించిన జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ సత్యనారాయణ..**

**బలగం టీవీ, రుద్రంగి :**

గ్రామీణ ప్రాంత యువత, విద్యార్థుల్లో పుస్తక పఠనాన్ని ప్రోత్సహిస్తూ జ్ఞాన వికాసానికి దోహదపడే మరో అడుగుగా రాజన్న సిరిసిల్ల జిల్లా రుద్రంగి మండలంలోని బడితండా గ్రామ పంచాయతీలో నూతన గ్రంథాలయ శాఖ మంజూరైంది. లైబ్రరీ ఏర్పాటుకు అవసరమైన గది, మౌలిక వసతులను జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ సత్యనారాయణ గౌడ్, జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి శంకరయ్య శనివారం పరిశీలించారు.

ఈ సందర్భంగా గ్రంథాలయ ఏర్పాటు వేగవంతంగా పూర్తి చేసి త్వరలోనే ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని అధికారులు, గ్రామ ప్రజాప్రతినిధులకు చైర్మన్ సూచించారు. గ్రామీణ విద్యార్థులు, పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న యువతకు ఈ గ్రంథాలయం ఎంతో ఉపయోగపడుతుందని ఆయన పేర్కొన్నారు. వేములవాడ ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, రాష్ట్ర కోఆపరేటివ్ చైర్మన్ మానాల మోహన్ రెడ్డి సహకారంతో బడితండాకు గ్రంథాలయ శాఖ మంజూరు కావడం పట్ల గ్రామస్థులు హర్షం వ్యక్తం చేశారు. గ్రామ అభివృద్ధిలో ఇది మరో మైలురాయిగా నిలుస్తుందని అభిప్రాయపడ్డారు. గ్రామానికి గ్రంథాలయం మంజూరు చేయించిన ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, రాష్ట్ర కోఆపరేటివ్ చైర్మన్ మానాల మోహన్ రెడ్డి, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ సత్యనారాయణ గౌడ్‌లకు గ్రామస్థులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. త్వరలో గ్రంథాలయం ప్రారంభమై గ్రామ యువతకు జ్ఞాన కేంద్రంగా మారుతుందనే ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో రిటైర్డ్ ఏడీఈ భూక్యా లక్ష్మణ్ నాయక్, గ్రామ సర్పంచ్ రాందాస్, ఉపసర్పంచ్ సరోజ–వినోద్, వీడీసీ చైర్మన్ మదన్ నాయక్, వైస్ చైర్మన్ ప్రకాష్, రాజు నాయక్, సంతోష్ నాయక్, తిరుపతి, డాక్టర్ రవి, గ్రామ పెద్దలు, యువకులు పాల్గొన్నారు.

# పార్టీకి సేవ చేస్తేనే గుర్తింపు వస్తుంది

**బాధ్యతలు స్వీకరించిన నూతన మండల అధ్యక్షుడు రాజేందర్**

**ఘనంగా సన్మానించిన కాంగ్రెస్ నాయకులు**

**బలగం టీవీ, ఎల్లారెడ్డిపేట**

రాజన్న సిరిసిల్ల జిల్లా ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సద్ది లక్ష్మారెడ్డి అధ్యక్షతన కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల సమావేశం శనివారం పార్టీ కార్యాలయంలో జరిగింది. ఈ సమావేశంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు దొమ్మాటి నర్సయ్య మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీకి నిస్వార్థంగా సేవ చేసినందుకు సూడిద రాజేందర్ కు మండల కాంగ్రెస్ అధ్యక్ష పదవి దక్కిందన్నారు. పార్టీ సిద్ధాంతాలకు కట్టుబడి కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి రాజేందర్ కృషి చేసినందు వల్లే ఈ పదవి ఆయనను వరించడం జరిగిందన్నారు. పార్టీ కోసం కేసులను ఎదుర్కోవడం జరిగిందని బిఆర్ఎస్ పార్టీ నాయకులు రౌడీ షీటర్ కేసును కూడానమోదుగా చేయించారని అన్నారు హైకోర్టుకు వెళ్లి తన పైన ఉన్న రౌడీషీటర్ కేసును కొట్టివేయించుకోవడం జరిగిందని పార్టీ ఏ పని అప్పజెప్పిన పూర్తి చేయగల సామర్థ్యం ఉందని అధిష్టానం గుర్తించడం జరిగిందన్నారు. ఈ మేరకు పిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు సంగీతం శ్రీనివాస్, సిరిసిల్ల నియోజకవర్గం ఇంచార్జ్ కేకే మహేందర్ రెడ్డి రాజేందర్ పై నమ్మకం ఉంచి ఈ పదవిని అప్పగించడం జరిగిందన్నారు. ఒకవైపు ప్రభుత్వం మరొకవైపు పార్టీని సమానంగా నడిపిస్తేనే ప్రజల్లో మంచి పేరు వస్తుందని అన్నారు. ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ కార్యక్రమాలు ఒకవైపు అభివృద్ధి కార్యక్రమాలు మరోవైపు కొనసాగించడం జరుగుతుందన్నారు. ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లి ప్రతి కార్యకర్త గడపగడపకు చేరవేయాలని పిలుపునిచ్చారు గత రెండు సంవత్సరాల నుండి పార్టీ అధ్యక్ష పదవి చేపట్టి విజయవంతంగా సద్ది లక్ష్మారెడ్డి నడిపారని అలాగే సుడిద రాజేందర్ కూడా నడపాలని ఆశిస్తున్నట్టు శుభాకాంక్షలు తెలుపుతున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్ పర్సన్




ఎస్కే సాబేర బేగం, వైస్ చైర్మన్ గుండాటి రామ్ రెడ్డి, సర్పంచులు కల్లూరు బాపురెడ్డి, చిర్రం నాగరాజు, మామిండ్ల కిషన్, నేతట్ల లక్ష్మయ్య, మేడిపల్లి జ్యోతి దేవానందం, నాగలి వెంకట్రెడ్డి, నాయకులు వంగ గిరిధర్ రెడ్డి, షేక్ గౌస్, ఎస్ కే సాహెబ్, చెన్ని బాబు , గంట బుచ్చగౌడ్, దేవేందర్, నంది కిషన్, ఏలూరు రాజయ్య, గుర్రం రాములు, చేపూరి రాజేశం తదితరులు పాల్గొన్నారు,



## ముత్యాల పోచమ్మ అమ్మవారి విగ్రహ ప్రతిష్ట

**బలగం టీవీ, ఎల్లారెడ్డిపేట**

రాజన్న సిరిసిల్ల జిల్లా ఎల్లారెడ్డిపేట మండలంలోని నారాయణపూర్ గ్రామ శివారులో మాల సంఘం ముత్యాల పోచమ్మ అమ్మవారి విగ్రహ ప్రతిష్టను శనివారం చేశారు ఈ సందర్భంగా శుక్రవారం హోమం చేసి బలిహరణం చేశారు శనివారం ఉదయం హోమం చేసి అర్చకులు ముత్యాల పోచమ్మ విగ్రహాన్ని జలాధివాసం పుష్పాదివాసం ఫలాదివాసం చేశారు అనంతరం అమ్మవారికి ప్రాణ ప్రతిష్ట చేసి నెలకొల్పారు అమ్మవారి బోనాలను బైండ్ల వారు ఆటపాటలతో ఆలయం వద్దకు తెచ్చారు పాత ఆలయాన్ని తీసివేసి పునర్నిర్మాణంలో భాగంగా కొత్త ఆలయాన్ని నిర్మించారు అమ్మవారి ప్రతిష్టానంతరం గ్రామస్తులందరూ అమ్మవారిని దర్శించుకున్నారు అనంతరం మాల అంబేద్కర్ సంఘం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ కార్యక్రమంలో మండల సర్పంచ్ ల ఫోరం అధ్యక్షులు దొమ్మాటి నర్సయ్య మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గుండాటి రామ్ రెడ్డి ఉప సర్పంచ్ మధుసూదన్ రెడ్డి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సూడిద రాజేందర్, నాయకులు సద్ది లక్ష్మారెడ్డి, మెండె శ్రీనివాస్, సంఘం నాయకులు అంబటి నర్సయ్య, మంతుర్తి రాజయ్య. బురుక కిష్టయ్య, బత్తుల బాబు, పంతంగి ఆంజనేయులు, పాల్గొన్నారు,

# పాత్రికేయుల సంక్షేమానికి ప్రభుత్వ సహకారం అందిస్తాం..

**-ప్రభుత్వ విప్ ను మర్యాదపూర్వకంగా కలిసిన ప్రెస్ క్లబ్ కార్యవర్గం..**

**బలగం టీవీ, వేములవాడ :**

తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ (టీయూడబ్ల్యూజే-- హెచ్-143) వేములవాడ ప్రెస్ క్లబ్ నూతన కార్యవర్గ సభ్యులు రాష్ట్ర ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్‌ను క్యాంపు కార్యాలయంలో శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిశారు. టీయూడబ్ల్యూజే రాష్ట్ర ఉపాధ్యక్షుడు, జిల్లా అధ్యక్షుడు సయ్యద్ లాయక్ పాషా, ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు కొలిపాక నరసయ్య, ప్రధాన కార్యదర్శి సయ్యద్ అలీ ల నేతృత్వంలో నూతన కార్యవర్గ సభ్యులు ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్‌కు గజమాలలు తో ఘనంగా సత్కరించారు. అనంతరం నూతనంగా ఎన్నికైన ప్రెస్ క్లబ్ కార్యవర్గ సభ్యులను ఆది శ్రీనివాస్ శాలువాలు కప్పి సన్మానిస్తూ అభినందనలు తెలిపారు.ఈ సందర్భంగా అది శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రజలకు ప్రభుత్వానికి మధ్య వారధిగా పాత్రికేయులు కీలక బాధ్యతలు నిర్వహిస్తున్నారని అన్నారు. ప్రజా సమస్యలను నిష్పాక్షికంగా వెలుగులోకి తీసుకురావడంతో పాటు ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలకు చేరవేయడంలో మీడియా పాత్ర ప్రశంసనీయమని పేర్కొన్నారు. ప్రెస్ క్లబ్ నూతన కార్యవర్గం ఐక్యంగా పనిచేస్తూ పాత్రికేయుల సంక్షేమం, వృత్తి విలువల పరిరక్షణకు కృషి చేయాలని ఆకాంక్షించారు. పాత్రికేయుల సమస్యల పరిష్కారం, ప్రెస్ క్లబ్ అభివృద్ధికి తన వంతు సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని హామీ ఇచ్చారు. అనంతరం పట్టణంలోని ప్రెస్ భవనంలో వివిధ జర్నలిస్టు సంఘాల సభ్యులకు అవకాశం కల్పించాలని విప్ కు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో గౌరవ సభ్యులు కొత్వాల్ శ్రీనివాస్, ఉపాధ్యక్షులు సిహెచ్ దేవరాజ్, విష్ణు,క్యాషియర్ పంపంరి నాగరాజు, జిల్లా రమేష్, ఫహద్, చౌటుపల్లి వెంకటేష్, దెబ్బేటి ప్రవీణ్, శ్రీరామోజు వేణు, సంటి రాజేందర్ షబ్బీర్, నవీన్, బూర్ల ప్రదీప్, బండి రజినికాంత్, బుర్ల సందీప్, లక్ష్మీనారాయణ, వేణు ప్రెస్ క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.